TV5

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Airtel
CALL INDI
Unmatche

Friday , November 30, 2007 11:56 hrs IST



DIAMOND Towers
3BHK Deluxe Apartments
1700 - 1780 sft.
Manjeera Presents
ANMOL
THE PRE-EMI FREEDOM OFFER
On Manjeera Diamond Towers
Gachibowli-Gopanpally

ICICI Bank
You also get upto100 min India calling card FREE+ for transfers of USD 1501 or more.
+This offer is available only in select countries

## కొలరాడోలో దీపావళి

తారాజువ్వల వెలుగులు.... దీపాల అలంకారాలు... సంప్రదాయ నృత్యాల మధ్య కొలరాడో తెలుగు సంఘం ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ప్రవాసాంధ్రులు ఘనంగా జరుపుకున్నారు. లావణ్య, భూపతి దోనెపర్తిలు అతిథులకు ఆహ్వానం పలకడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం శాస్త్రీ య,జానపద నృత్యాలను ప్రదర్శించారు. తరువాత ప్రదర్శితమైన సినీగీతాలకు యువత వేసిన నృత్యాలకు ప్రేక్షకులు మంత్రముగ్దులయ్యారు. చిన్నారులచే ప్రదర్శితమైన శ్రీ దీపావళి... ఒక కొత్త నిర్వచనం' ' ఓం నమశ్శివాయ' కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అనంతరం తెలుగువారి సంప్రదాయ భోజనాన్ని అతిథులకు వడ్డించారు.

'సిరిమల్లెపువ్వా' గీతంతో గాయని విజయలక్ష్మి సంగీత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అనంతరం శివారెడ్డి మిమిక్రీ కార్యక్రమం ప్రేక్షకులను హాస్యసాగరంలో ముంచెత్తింది. కమిటీ అధ్యక్షుడు ధరం అప్పరసు, కమిటీ సభ్యులు ఫణికోల, భూపతి విహారి దొనిపర్తి, మూర్తి గరిమళ్ల, రామారావ్ కలగరం, దుర్గ వరద, స్వదీవ్ పగడాల, ప్రసాద్ ఓరుగంటి, శ్రీనివాస్ నల్లపాటి, మోహన్ కోనేరు... తదితరులు కార్యక్రమం విజయవంతమయ్యేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికల ఫలితాలను శ్రీధర్ తాలంకీ, రామకృష్ణ , శ్రీధర్‌దొంతుల ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికయిన శంకర్, నూతన కమిటీసభ్యులకు ప్రస్తుత అధ్యక్షుడు అప్పరసు బాధ్యతలు అప్పగించారు.



Wedding Gifts

Lande as a s DUE T
4.1 Mil Telug
CLICK UPDAT HEADL ON ET